# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ సోమవారం 02 సెప్టెంబర్ 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 45

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## సహాయక చర్యల్ని ముమ్మరం చేయండి



**వరద ప్రాంతాల్లో తక్షణమే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 'అధికారులు సెలవులు పెట్టొద్దు.ఉద్యోగులకు సెలవులు రద్దుఅత్యవసర విభాగాలు అప్రమత్తంగా ఉండాలి**

**వరద నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లు నింపండి**

**సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు**

హైదరాబాద్: వరద ప్రాంతాల్లో తక్షణమే సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 'అధికారులు సెలవులు పెట్టొద్దు. సెలవులు పెట్టిన వారు వెంటనే రద్దు చేసుకొని, పనుల్లో నిమగ్నం కావాలి. అత్యవసర విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ.. సమాచారాన్ని ఎప్పటికప్పుడు సీఎంవోకు పంపాలి' అని స్పష్టం చేశారు. వర్షాలు, వరదల నేపథ్యంలో సీఎం ఆదివారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల, దామోదర్ రాజనర్సింహ, జూపల్లి తదితరులతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. ఎత్తిపోతల ద్వారా ప్రాజెక్టుల పరిధిలోని రిజర్వాయర్లు, చెరువులు, కుంటల్లో నీటిని నిల్వ చేసే అంశంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి మరో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "సీఎస్, డీజీపీ, మున్సిపల్, విద్యుత్తు, పంచాయతీరాజ్, హైడ్రా, ఇరిగేషన్ అధికారులు 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలి. జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్పీలు, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలి. వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణమే సహాయ ఏర్పాట్లు చేపట్టాలి. అత్యవసర పనులుంటే తప్ప ప్రజలు బయటకు రావొద్దు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

ఏ అవసరం ఉన్నా.. అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇవ్వండి. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

, ఎమ్మెల్సీలు

స్థానికంగా ఉంటూ సహాయ కార్యక్రమాలు

చేపట్టాలి" అని సీఎం రేవంత్ ఆదేశించారు. కాంగ్రెస్ కార్యకర్తలు కూడా సహాయ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సూచించారు.

### ఆదివారం ఉదయం 8.30 గంటల వరకు 24 గంటల్లో అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు

| జిల్లా | గ్రామం | సెంటీమీటర్లు |
|---|---|---|
| ఖమ్మం | కాకరవాయి | 52.19 |
| మహబూబాబాద్ | ఇనుగుర్తి | 45.65 |
| వరంగల్ | రెడ్లవాడ | 45.40 |
| మహబూబాబాద్ | చిన్నగూడూరు | 45.25 |
| సూర్యాపేట | ముకుందాపురం | 44.3 |
| మహబూబాబాద్ | నెల్లికుదురు | 43.5 |
| మహబూబాబాద్ | పెద్దనాగారం | 41.1 |
| మహబూబాబాద్ | కొమ్ములవంచ | 40 |
| మహబూబాబాద్ | మల్యాల | 37.1 |
| మహబూబాబాద్ | దంతాలపల్లి | 34.75 |
| ఖమ్మం | బచ్చోడ | 33.6 |



2లో

# కుంభవృష్టితో రాష్ట్రం అతలాకుతలం

- 15 మంది మృతి.. ఐదుగురికిపైగా గల్లంతు
- ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో భారీ నష్టం
- ఖమ్మం జిల్లాలో వరదల్లో చిక్కుకున్న 110 గ్రామాలు
- మున్నేరు పోటెత్తడంతో ఖమ్మం నగరంలో 10 అడుగుల మేర వరద
- నల్గొండ జిల్లా కోదాడలో పలు కాలనీలు జలదిగ్బంధం
- మహబూబాబాద్ జిల్లాలో రెండుచోట్ల.. సూర్యాపేట జిల్లాల్లో ఒకచోట కోతకు గురైన రైల్వే ట్రాక్
- నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు మూడు చోట్ల గండ్లు
- మునిగిన భక్తరామదాసు పంపుహౌస్
- పెద్దవాగు నూతన రింగ్‌బండ్‌కు గండి

**గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో తడిసి ముద్దవుతున్న తెలంగాణ ప్రజలకు భారత వాతావరణ శాఖ హైదరాబాద్ కేంద్రం కీలక ప్రకటన చేసింది. రానున్న ఆరు రోజుల పాటు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని అప్రమత్తం చేసింది. పిడుగులు పడే అవకాశం చాలా ఎక్కువగా ఉందని హెచ్చరించింది.**

# సాగర్ వద్ద ఉద్ధృతం

**శ్రీశైలం నుంచి 4,74,205 క్యూసెక్కులు దిగువకు.. పులిచింతల నుంచి 6.75 లక్షల క్యూసెక్కుల విడుదల**

శ్రీశైలం : కృష్ణా నది పోటెత్తి ప్రవహిస్తోంది. నాగార్జున సాగర్ రేడియల్ క్రస్ట్ గేట్ల నుంచి వరద దిగువకు ఉధృతంగా కొనసాగుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరదను బట్టి సాగర్ జలాశయం నుంచి 5 లక్షల క్యూసెక్కులకు పైగా నీటిని కృష్ణా నదిలోకి విడుదల చేస్తున్నారు.శ్రీశైలం జలాశయం నుంచి ఆదివారం సాయంత్రం 10 క్రస్ట్‌గేట్ల ద్వారా స్పిల్‌వే మీదుగా 4,06,242 క్యూసెక్కులు.. కుడి, ఎడమ విద్యుదుత్పాదన కేంద్రాల ద్వారా 68,063 క్యూసెక్కులు కలిపి 4,74,205 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయానికి 4,20,280 క్యూసెక్కులు వచ్చి చేరుతుండగా.. క్రస్ట్ గేట్ల ద్వారా స్పిల్‌వే మీదుగా 4,97,524 క్యూసెక్కులు,

మిగతా 2లో





### మూడు నెలల్లో వందే భారత్ స్లీపర్ రైళ్లు

బెంగళూరులోని భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ ఫెసిలిటీలో వందే భారత్ స్లీపర్ కోచ్ ప్రొటోటైప్ వెర్షన్ రైళ్లను అశ్వినీ వైష్ణవ్ ఆవిష్కరించారు.






# నేడు విద్యా సంస్థలకు సెలవు

## కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, సెప్టెంబర్ 1:**

భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థలకు ఈ నెల 2వ తేదీన (సోమవారం) సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని విద్యా సంస్థలు విధిగా ఈ ఆదేశాలను పాటించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతో విద్యా సంస్థలకు ముందస్తుగానే సోమవారం సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# ఎడిటర్ సిరిగాధ ప్రసాద్‌కి కలం యోధ అవార్డు.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, సెప్టెంబర్ 1:**

నగరంలోని ఖలీల్వాడిలో గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సంగీత్ కల్చరర్స్ అకాడమీ వార్షికోత్సవంలో ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలు మరియు అవార్డుల ప్రధానోత్సవం ఉత్సవాన్ని నిర్వహించారు. అందులో భాగంగా వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి అవార్డులను ప్రధానం చేశారు. చట్టం దినపత్రిక ఎడిటర్ సిరిగాథ ప్రసాద్ కి కలం యోధ అవార్డును విశిష్ట అతిథులు ప్రముఖ సినీనటి ఎస్టర్ నోరోన్హా చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సినీ రచయిత కాసర్ల శ్యామ్, ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్ అమెరికా వాణి గడ్డం, నగర మున్సిపల్ కమిషనర్ మకరంద్, టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గైని గంగారాం, నిజామాబాద్ డిఆర్డిఓ సాయి గౌడ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, నిజామాబాద్ జి జి హెచ్ సూపరిండెంటెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్, సంగీత్ కల్చరల్ అకాడమీ నిర్వాహకులు, గాయని గాయకులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ వద్ద ఉధృతం

విద్యుదుత్పాదన ద్వారా 12,261 క్యూసెక్కులు కలిపి దిగువ కృష్ణాలోకి 5,09,785 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. లాంచీలు నిలిపివేతఎగువ నుంచి వరద తీవ్రత ఎక్కువగా ఉండటం, ఈదురు గాలులకు అలలు ఉవ్వెత్తున ఎగిసి పడుతుండటంతో నాగార్జున కొండకు వెళ్లే లాంచీలను శని, ఆదివారాలు నిలిపివేశారు. దీంతో పర్యాటకులు నిరాశకు గురయ్యారు. వరద ఉధృతి తగ్గి, గాలులు తగ్గితే లాంచీలను నడుపుతామని, పర్యాటకుల భద్రత దృష్ట్యా లాంచీలను నిలిపి వేసినట్లు లాంచీ యూనిట్ అధికారులు తెలిపారు.

పులిచింతలకు భారీగా వరద నీరుఎగువ నుంచి 6,36,945 క్యూసెక్కులు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు నుంచి 6.75 లక్షల క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టుకు మొత్తం 24 క్రస్ట్ గేట్లు ఉండగా 21 గేట్ల ద్వారా నీటిని వదులుతున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 41.98 టీఎంసీల నీరు నిల్వ ఉంది.



# కుంభవృష్టితో రాష్ట్రం అతలాకుతలం

**వేగుచుక్క న్యూస్,** హైదరాబాద్,వర్షం విలయం సృష్టించింది. మిన్నుమన్నూ ఏకమైనట్లుగా కుంభవృష్టి కురవడంతో రాష్ట్రంలో జనజీవనం అతలాకుతలమైంది. వానలకు వాగులు, వంకలు పొంగిపొర్లి గ్రామాలు, కాలనీల్లోని లోతట్టు ప్రాంతాలను ముంచెత్తాయి. ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది. మిగిలిన జిల్లాల్లో కొన్నిచోట్ల ముంపు ఏర్పడింది. ఖమ్మం జిల్లాలో మున్నేరు వాగు పోటెత్తి.. ఖమ్మం నగరాన్ని ముంచింది. 15 కాలనీల్లో ఇళ్లు మునిగాయి. మహబూబాబాద్ జిల్లా జలదిగ్బంధంలో చిక్కుకుంది. జిల్లా కేంద్రం నీటి మునిగింది. మహబూబాబాద్ జిల్లాలో ఇంటికన్నె-కేసముద్రం స్టేషన్ల మధ్య కిలోమీటరు మేర, మహబూబాబాద్-తాళ్లపూసపల్లి స్టేషన్ల మధ్య సుమారు 300 మీటర్ల మేర ట్రాక్ కోతకు గురైంది. ఈ మార్గంలో 24 రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. సూర్యాపేట జిల్లా మఠంపల్లి వద్ద రైలు పట్టాల కింద కట్ట కోతకు గురైంది. రాష్ట్రంలో అనేక చోట్ల వర్షాలు, ఈదురుగాలులకు ఇళ్లు, గోడలు, చెట్లు కూలాయి. నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పలుచోట్ల సాగునీటి కాలువలు తెగిపోయాయి. చెరువుల కట్టలు కొట్టుకుపోయాయి. నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం కాగితరామచంద్రాపురంలో 132.5 కి.మీ. వద్ద 'సాగర్' ఎడమ కాల్వకు భారీ గండి పడింది. ఖమ్మం జిల్లా పరిధిలోనూ నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు రెండుచోట్ల భారీ గండ్లు పడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలకు 15 మంది మృతి చెందగా.. ఐదుగురికిపైగా గల్లంతయ్యారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై అనేక చోట్ల వరద చేరడంతో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. పలుచోట్ల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌ను దారిమళ్లించారు.

మహబూబాబాద్ జిల్లా ఆకేరువాగులో కొట్టుకుపోయి మృతి చెందిన అశ్విని, గల్లంతైన తండ్రి మోతీలాల్

ఖమ్మం అతలాకుతలం

ఖమ్మం నగరం సమీపంలోని మున్నేరు వాగులో ప్రవాహ ఉద్ధృతి పెరగడంతో పరీవాహకంలోని కాలనీలు, బస్తీలు మునిగిపోయాయి. నగరంలో సుమారు 15 కాలనీలు ముంపునకు గురయ్యాయి. 10 అడుగుల మేర వరద ప్రవహించడంతో కొన్ని భవనాల రెండో అంతస్తు వరకు నీరు చేరింది. మూడో అంతస్తు, అపైన ఉన్న భవనాలపైకి జనం చేరుకుని.. సాయం కోసం ఎదురుచూశారు. ఖమ్మం జిల్లాలో 110 గ్రామాలు వరద ప్రభావానికి గురైనట్లు అంచనా వేస్తున్నారు.

శనివారం రాత్రి నుంచి భారీ వర్షం కురవడంతో భద్రాద్రి జిల్లా మణుగూరు పట్టణంలో చాలా ఇళ్లలోకి వరద నీరు చేరింది. ఆదివారం ఉదయం మొత్తం 10 కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. కార్లు, ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయాయి. కొన్ని ఇళ్లు, దుకాణాల నుంచి సరకులు కొట్టుకుపోయాయి. వాగులు ఉప్పొంగి గుండాల మండలంలో నాలుగు గ్రామాలకు, ఆళ్లపల్లి మండలంలో మూడు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ముల్కలపల్లి మండలం కొత్తూరు శివారులో సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాల్వకు 30 మీటర్ల మేర గండిపడింది.

కొత్తగూడెం పట్టణంలో శ్రీనగర్, ప్రగతినగర్ ప్రాంతాల్లో ఇళ్లలోకి వరద చేరింది. బూర్గంపాడు మండలంలోని ఊర్లదోసపాడులో పాలవాగు ప్రవాహంలో 30 పశువులు కొట్టుకుపోయాయి.

పాల్వంచ మండలంలోని కిన్నెరసాని రిజర్వాయర్ దిగువన ఉన్న కిన్నెరసాని గ్రామంలో 13, ఉల్వనూరులో 30 నివాసాలు నీట మునిగాయి.

బాధిత జనం భయంతో సామగ్రి చేతపట్టుకుని పరుగులు పెట్టారు.

ఖమ్మం నగరంలోని మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం సాయంత్రం పర్యటించారు. ప్రకాశ్‌నగర్ వంతెనపై 9 మంది చిక్కుకున్నా ఎవరూ స్పందించలేదని స్థానికులు చెప్పడంతో అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వరదల్లో చిక్కుకున్న వారిని కాపాడే వరకు వెళ్లనంటూ వంతెన సమీపంలో బైఠాయించారు. ఎట్టకేలకు రాత్రి సమయంలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రావటంతో వారికి సూచనలు చేశారు. మున్నేరు ముంపునకు గురైన ఖమ్మం గ్రామీణం మండలంలోని వెంకటగిరి వంతెన, కరుణగిరి ప్రాంతాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి ఆదివారం సాయంత్రం పర్యటించారు. బాధితులతో మంత్రి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

సూర్యాపేట జిల్లా నల్లబండగూడెం వద్ద పాలేరు వాగు పోటెత్తింది. సమీపంలోని చెరువులు కట్టలు తెగడంతో రాష్ట్ర సరిహద్దు అయిన కోదాడ మండలం నల్లబండగూడెం వద్ద హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వరద ప్రవహించింది. దీంతో ఏపీ వైపు నుంచి వచ్చే వాహనాలను పోలీసులు నిలిపివేశారు. సుమారు ఆరు కి.మీ. మేర వాహనాలు నిలిచిపోయాయి. హైదరాబాద్, సూర్యాపేటల నుంచి ఖమ్మం వైపు రాకపోకలు ఆదివారం ఉదయం నుంచే నిలిచిపోయాయి. బస్సులను అక్కడే ఆపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

సూర్యాపేట జిల్లా అర్వపల్లి కస్తూర్బా విద్యాలయం చుట్టూ వరద చేరడంతో.. విద్యార్థులను తరలిస్తున్న అధికారులు

కోదాడలో దడ

కోదాడ పట్టణం నుంచి దిగువకు వస్తున్న వరదతో చిమిర్యాలవాగు, పాలేరు వాగులు వరద ఒక్కసారిగా పెరిగింది. కోదాడలో గత 30 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా వర్షం కురవడం, ఆక్రమణల కారణంగా పెద్ద చెరువు అలుగు నీళ్లు బయటకు వెళ్లలేని పరిస్థితి ఉండటంతో పలు ప్రాంతాలు నీటమునిగాయి. కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీ, అంబేడ్కర్‌నగర్, గాంధీనగర్, భవానీనగర్, మాత నగర్, హెచ్ఆర్ నగర్, నయానగర్, ఆజాద్‌నగర్, శ్రీనగర్ కాలనీల్లో పలు నివాసాలు మునిగిపోయాయి. నయానగర్, శిర్డీ నగర్‌లలో మోకాళ్లలోతు వరద నీరు నిలవడంతో ముంపు ప్రాంతాల ప్రజలను అగ్నిమాపక శాఖ సిబ్బంది జేసీబీలు, బోట్ల సాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చిలుకూరు మండలం నారాయణపురం చెరువు కట్ట తెగిపోవడంతో కోదాడ పట్టణంలోకి వరద ప్రవాహం చేరుతోంది. రెండు లారీలు, బస్సులతో పాటు పలు వాహనాలు వరదలో కొట్టుకుపోయాయి. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో భారీ వర్షంతో పలు కాలనీలు జలదిగ్బంధమయ్యాయి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణం సుందరయ్యనగర్‌లో నివాసాలను చుట్టుముట్టిన వరద నీరుమెదక్ జిల్లావ్యాప్తంగా

వర్షాలకు వాగులు పోటెత్తాయి. ఏడుపాయల వనదుర్గ భవానీ ఆలయాన్ని మూసివేశారు

. టేక్మాల్ మండలంలో గుండువాగు ప్రవాహంతో జోగిపేట-టేక్మాల్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కూసంగి వాగు వరదకు దాదాయిపల్లి, కూసంగి, మల్కాపురం గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి.

రంగారెడ్డి, హైదరాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కురిసిన వర్షాలకు ఈసా, మూసీ వాగుల ఉద్ధృతి పెరిగింది.





